ప్రతి ఒక్కరూ సామాజిక సేవ చేయాలి

ఉపకార వేతనాలు అందజేస్తున్న మెదక్ ఎస్పీ బాలస్వామి

పెద్దశంకరంపేట/ మెదక్ అర్బన్, జనవరి 29 : క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు సమాజాభివృద్ధికి దోహదం చేస్తాయని ఎస్పీ బాలస్వామి అభినందించారు. సోమవారం పెద్దశంకరంపేట పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో క్యూబ్‌రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 54 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పు న ఉపకార వేతనాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని మౌలిక వసతులు కల్పిస్తున్న క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు.క్యూబ్ రూ ట్స్ ఫౌండేషన్ సీఎస్ఆర్ అనూజ్‌మైత్రి, మెదక్ డీఎస్పీ ఫణికుమార్, టీఎల్ఎం సయ్యద్ అహ్మద్ షేక్, రెహమాన్ ఖాన్, ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, ఐ ఎంఎస్ మేనేజర్ ఖాజామైనుద్దీన్, అల్లాదుర్గం సీఐ జార్జి, ఎస్సై బాలరాజు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

ఆర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఫిర్యాదుదారుల అర్జీలను పరిశీలించి, వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిజాంపేట మండలంలోని కల్వకుంట ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2001-02 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు మళ్లీ కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

-నిజాంపేట, జనవరి 29

చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగాలి

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశామని, తెలంగాణ వచ్చాక కొందరికే అవకాశాలు వచ్చాయని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ అన్నారు. మెదక్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఆయన మాట్లాడారు. చట్ట సభ ల్లో బీసీల ప్రాతినిధ్యం తక్కువ ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు టిక్కెట్ కేటాయించాలని మాజీ మంత్రి కేటీఆర్‌ను కోరానన్నారు. ఉద్యమ సమయంలో నాపై కేసులు అయ్యాయని, మూడుసార్లు జైలుకు వెళ్లానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కోరారు. నాయకులు ఎల్లయ్య, విఠల్, మాణయ్య, శివకుమార్, కొండయ్య, కోరే ఎల్లయ్య, మల్లేశం గొండ య్య, శివ, విఠల్, వెంకట్‌రాములు, సాయిలు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

గర్భిణులకు సామూహిక సీమంతాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : ప్రతి మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, ఇందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి తెలిపారు. మెదక్ మండలం మక్తా భూపతిపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డలు బలంగా పుడతారన్నారు. మహిళలు పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న బాలమృతాన్ని చిన్నారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అం గన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, అఖిల, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఆశ వర్కర్ శ్యామల, మహిళలు పాల్గొన్నారు.

డీపీఎంఎస్ పాడిగింపు

- భవన నిర్మాణ అనుమతులకు టీఎస్ బీపాస్‌తోపాటు డీపీఎంఎస్ విధానం

సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ): భవన నిర్మాణ అనుమతుల్లో ఒకే విధానాన్ని అమలు చేసేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి మినహాయిస్తే గ్రేటర్ చుట్టూ ఉన్న ఏడు జిల్లాల పరిధి హెచ్ఎండీఏలోకే వస్తోంది. ప్రభుత్వం భవన నిర్మాణాల కోసం కొత్తగా తీసుకువచ్చిన టీఎస్ బీపాస్ రాష్ట్ర మంతా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ముఖ్యంగా హెచ్ఎండీఏ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో టీఎస్ బీపాస్‌ను అమలు చేస్తుండగా, గ్రామ పంచాయతీల్లో మాత్రం గతంలో హెచ్ఎండీఏ ప్రారంభించిన డీపీఎంఎస్ (డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం) విధానంలోనే అనుమతులు జారీ చేస్తున్నారు. డీపీఎంఎస్ విధానంలో అనుమతుల జారీ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ముఖ్యంగా ఒక దరఖాస్తు చేస్తే వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకు నెలల తరబడి సమయం పడుతోంది. అదే టీఎస్ బీపాస్ విధానంలో అన్ని ఆన్‌లైన్‌లోనే ఆయా శాఖల నుంచే అనుమతులు వస్తాయి. ఈ విధానం ఎంతో పారదర్శకంగా ఉండడంతో హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణ అనుమతులకు టీఎస్ బీ పాస్‌ను మాత్రమే అమలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే గతేడాది డిసెంబర్ నాటికే డీపీఎంఎస్‌ను పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ పరిధిలోకి తీసుకువచ్చేలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ రూపొందించే ఐటీ నిపుణులతో ప్రత్యేకంగా చర్చించారు. 2 నుంచి 3 నెలల వ్యవధిలో డీపీఎంఎస్‌ను పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ పరిధిలోకి తీసుకువచ్చేలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను రూపొందిస్తామని ఐటీ నిపుణులు పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే హెచ్ఎండీఏ పరిధిలోని గ్రామాల ప్రజల సౌకర్యం కోసం డీపీఎంఎస్‌ను 2-3నెలల పాటు కొనసాగించాలని, ఫిబ్రవరి 5న మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించారు.

హెచ్ఎండీఏ పరిధిలో..

గ్రేటర్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డు లోపల,బయట హెచ్ఎండీఏ పరిధిలోని 40 మున్సిపాలిటీలు ఉండగా, గ్రామాలు 719 వరకు ఉన్నాయి. ఔటర్ రింగు రోడ్డు లోపల సైతం హెచ్ఎండీఏ పరిధిలో కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ భారీ ఎత్తున 'రియల్' కార్యకలాపాలు జరుగుతున్నాయి. భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం వస్తుండడంతో అక్రమ కట్టడాలు గణనీయంగా పెరుగుతున్నాయి. గ్రామ పంచాయతీలకు జీ ప్లస్ 2 వరకే అనుమతి ఇచ్చే అవకాశం ఉండడంతో దాన్ని తీసుకొని కొందరు 3,4,5 అంతస్థులతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన హెచ్ఎండీఏ పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్‌ను గ్రామాల్లో అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే హెచ్ఎండీఏ పరిధిలో పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ ద్వారానే అనుమతులు ఇచ్చేందుకు వీలుగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించే పనిని ఐటీ కన్సల్టెన్సీలకు అప్పగించింది.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

■ మెదక్ కలెక్టర్ రాజర్షి షా

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, డీఆర్డీవో పద్మశ్రీతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. ప్రజావాణికి మొత్తం 95 ఫి ర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ పూర్తి చేయకపోతే చర్యలు

ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఈ నెల 31లోగా బియ్యం పెట్టని రైస్‌మిల్లుల యజమానులపై ఆర్ఆర్ యాక్ట్ కింద స్థిర, చర ఆస్తులను జప్తు చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ రాజర్షిషా హెచ్చరించారు. నెలలు గడుస్తున్నా బియ్యం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రైస్‌మిల్లర్లు అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తామన్నారు. సీఎంఆర్ పెండింగ్ ఉన్న రైస్‌మిల్లుల యజమాన్యంతో సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు. సీఎంఆర్ కేటాయింపులపై చర్చించారు. సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, డీసీఎస్‌వో బ్రహ్మారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎగవేతదారులపై చర్యలు తీసుకోవాలి

జిల్లాలో సివిల్ సప్లయ్‌కి సంబంధించిన బియ్యం ఎగవేతదారులైన మిల్లర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిపై పెట్టిన ఆర్ఆర్ యాక్ట్‌కు సంబంధించిన చర్యలు సత్వరమే తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహా రైస్‌మిల్, నర్సాపూర్‌లోని శ్రీధర్ గుప్తా రైస్ మిల్లు, మాసాయిపేటలోని చైతన్య ఆగ్రో, పాపన్నపేటలోని భవాని రైస్‌మిల్లు, రామాయంపేటలోని భవాని రైస్‌మిల్లుల నిర్వాహకులు సీఎంఆర్ బియ్యం ఇవ్వనివారిపై ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆస్తుల బహిరంగ వేలానికి నోటీసు

నర్సాపూర్ మండలానికి చెందిన పైడి శ్రీధర్‌గుప్తా రెవెన్యూ బకాయిలు రూ. 47,17, 36,860 చెల్లించాల్సి ఉండడంతో కలెక్టర్ రాజర్షిషా చర్యలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా శ్రీధర్‌గుప్తాకు చెందిన చరాస్తులను ఫిబ్రవరి 13న ఉదయం 11 గంటలకు నర్సాపూర్ తహసీల్‌లో బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తామని పేర్కొన్నారు. అత్యధిక బిడ్ నమోదు చేసినవారికి స్థిర, చర ఆస్తులు చెందుతుందని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.

జంతువులను సంరక్షించాలి

జంతువుల సంరక్షణతోపాటు వాటి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందుకు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ – పశుసంవర్ధక శాఖ రూపొందించిన వాల్‌పోస్టర్లను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ విజయాశేఖర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

కేజీబీవీ విద్యార్థినులకు కలెక్టర్ అభినందన

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి కేజీబీవీ విద్యార్థినులు నుక్కడ్ నాటక్ పోటీల్లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి అందుకున్నారు. ఈ మేరకు విద్యార్థినులను సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ రాజర్షి షా అభినందించారు. చిప్పల్‌తుర్తి కేజీబీవీ విద్యార్థినులకు నుక్కడ్ నాటక్ పోటీల్లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉందన్నారు. స్వీప్ కార్యక్రమాలు నిర్వహించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డికి రాష్ట్రఎన్నికల అధికారి జారీ చేసిన ప్రశంసా పత్రాలను అందజేశారు.

చిప్పల్‌తుర్తి కేజీబీవీ విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

భర్తకు అంత్యక్రియలు నిర్వహించిన భార్య

భర్తకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న భార్య శకుంతల

రామాయంపేట, జనవరి 29 : భర్త అనారోగ్యానికి గురై మృతి చెందగా.. పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుతూ భార్య అంత్యక్రియలు నిర్వహించింది. సోమవారం రామాయంపేటకు చెందిన స్వర్ణకారుడు నారోజు పెంటయ్య(65), శకుంతల భార్యాభర్తలు. ఈ దంపతులకు పిల్లలు లేరు. కాగా, సోమవారం పెంటయ్య మృతి చెందగా, భార్య శకుంతల ఆనారోగ్యంతో బాధపడుతూ.. అంత్యక్రియలు చేసింది. నిరుపేద కుటుంబం కావడంతో స్థానికులు చందాలు వేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు. రామాయంపేటలో మొదటగా గడియారాలను రిపేర్ చేసింది పెంటయ్యనే, దీంతో గడియారం నారోజు పెంటయ్యగా పట్టణ ప్రజలకు సుపరిచితుడు. నడవలేని స్థితిలో భార్య భర్తకు అగ్గిపట్టడం పట్టణ ప్రజలను కంటతడి పెట్టించింది.

పల్లె దవాఖానలో మెరుగైన వైద్యం

చేగుంట, జనవరి29 :పల్లె దవాఖానను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సూచించారు. చేగంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో పల్లె దవాఖానను సోమవారం సర్పంచ్ రాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పల్లె దవాఖానలో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలను ప్రభు త్వ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బీటీ నర్సింహులు, వార్డు సభ్యులు కనకరాజు, కుమ్మరి భూపాల్, శ్రీశైలం, మల్లయ్య, రాములు ఉన్నారు.

అనుమతి లేకుండా తరలిస్తే చర్యలు

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : జిల్లావ్యాప్తంగా పలుచోట్ల వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా మైన్స్, జియాలజీశాఖ ఏడీ జయరాజ్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక, కంకర, మట్టిని రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల ద్వారా రూ.1.52 లక్షలు అపరాధ రుసుముగా వసూలు చేశామని తెలి పారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చేగుంట, జనవరి 29 : వరి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండ ల వ్యవసా యాధికారి హరిప్రసాద్ సూచించారు. చేగుంట మండలం అనంత సాగర్ గ్రామంలో వరి పంటలను సోమవారం సందర్శించారు. వరిలో కాండం తొలు చు పురుగుల నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఏవో వెంట ఏఈవోలు హరిప్రసాద్, శోభారాణి, రైతు ఆంజనేయులు ఉన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం

- సిఫార్సు కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్
- సీఎంతో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీపై మాట్లాడిన ఎమ్మెల్యే
- మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే తీపికబురు

మెదక్, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లాలోని నిజాం షుగర్ చక్కెర కర్మాగారాన్ని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. సోమవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నిజాం షుగర్స్ కర్మాగారాన్ని తిరిగి తెరిపించడానికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తనను సిఫార్సు కమిటీలో సభ్యుడిగా చేర్చిందన్నారు. మెదక్ జిల్లా రైతాంగానికి త్వరలోనే మంచిరోజులు రానున్నాయని తెలిపారు. ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా 1100 మంది ఉద్యోగులు మెదక్ జిల్లా మంబోజిపల్లిలోని చక్కెర కర్మాగారంలో పని చేశారని ఆయన గుర్తు చేశారు. కర్మాగారాన్ని మూసివేసిన రోజు నుంచి ఇప్పటివరకు అక్కడి ఉద్యోగులు, చెరుకు రైతుల బాధలు వర్ణణాతీతం అన్నారు. త్వరలోనే మెదక్ జిల్లా రైతాంగానికి తీపికబురు తెలియజేస్తానని హామీనిచ్చారు.

హర్షం వ్యక్తం చేసిన జిల్లా రైతాంగం..

నిజాం షుగర్ ఫ్యాక్టరీపై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడమే కాకుండా పునఃప్రారంభంపై ఏర్పాటు చేసిన సిఫార్సు కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే రోహిత్ ఉన్నారు. త్వరలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వం చెప్పడంపై జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నది.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి
- ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ అమలు చేయాలి
- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

నిజాంపేట, జపవరి 29 : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాజు ఆరు నెలల క్రితం నిజాంపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు రాజుకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో రూ. 2లక్షల ప్రమాదబీమా మంజూరైనది. ఈ మేరకు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు బీమా చెక్కును ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిరాములు, వైస్ ఎంపీపీ ఇందిర, మాజీ ఎంపీపీ సంపత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ కవిత, రాంపేట పీఏసీఎస్ చైర్మన్లు కొండల్‌రెడ్డి, చంద్రం, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నాయకులు దుర్గయ్య, నగేశ్, ఎల్లం, రంజిత్‌గౌ డ్, మోహన్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

సమష్టిగా పని చేయాలి

- ఎంపీపీ సిద్ధిరాములు
- ముగిసిన నిజాంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సిద్ధిరాములు

నిజాంపేట, జనవరి 29 : నిజాంపేట లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సిద్ధిరాములు అధ్యర్యంలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలు వివరించగా, అధికారులు అందుకు తగిన వివరణ ఇచ్చారు. చల్మెడ గ్రామాభివృద్ధికి ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులను గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పీఆర్ డిపార్ట్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సర్పంచ్ నర్సింహారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధిరాములు మాట్లాడుతూ నిజాంపేట మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టిగా కృషి చేయాలన్నారు. మండల పరిషత్ చివరి సమావేశం కావడంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు మెమోంటో అందజేసి, శాలువ కప్పి సన్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఇందిర, జడ్పీటీసీ విజయ్‌కుమార్, ఎంపీడీవో జగదీశ్వర్, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏపీ రాజ్‌నారాయణ, ఎంపీవో రాజేందర్, ఏపీవో శ్రీనివాస్, ఎంఈవో నీలకంఠం, పశువైద్యాధికారి సుధాకర్‌దేశ్‌ముఖ్, ఏపీఎం రాములు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్టేజీల వద్ద బస్సులు ఆపాలి

చిన్నశంకరంపేట, జనవరి 29 : స్టేజీల వద్దనే బస్సులు ఆపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టీసి అధికారులకు ఎంపీపీ భాగ్యలక్ష్మి సూచించారు. సోమవారం చిన్నశంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్లు స్టేజీల వద్ద బస్సులను ఆపడం లేదని అంబాజిపేట ఎంపీటీసీ జయమ్మ ఆరోపించారు. ఆర్టీసీ బస్సులు స్టేజీ వద్దనే ఆపేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. సమావేశం అనంతరం సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ మన్నన్, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

చేగుంట, జనవరి 29 : గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌ల సేవలు మరువరానివని నార్సింగి ఎంపీపీ సబితారవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి అన్నారు. నార్సింగిలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిస్తుండడంతో వీడ్కోలు సమావేశం నిర్వహించి, ప్రజాప్రతినిధులను సన్మానించారు. వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఆకుల సుజా త, బండారి సంతోష, కో-ఆప్షన్ సభ్యుడు ఇలాయాస్, సర్పంచ్‌లు అశోక్, మల్లేశం, చత్రీయానాయక్, షరీఫ్, మహేశ్వరి, కాపు ఎల్లవ్వ, భారతి, భూలక్ష్మి, సుజాత, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బాబు, రాజేశ్, ఎం పీడీవో ఆనంద్‌మేరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకులకే గుర్తింపు

నర్సాపూర్, జనవరి 29 : గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజాసేవ చేసినవారికే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని ఎంపీపీ జ్యోతిసురేశ్‌నాయక్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకే అంకితం కావాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల కీలకమని పేర్కొన్నారు. పదవీ కాలం ముగియడంతో సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మార్టిన్‌లూథర్, జడ్పీటీసీ బాబ్యానాయక్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పీఎస్ సందర్శన

వెల్దుర్తి, జనవరి 29 : వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఏఆర్ డీఎస్పీ రంగనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌తోపాటు ఎస్సై, సిబ్బంది క్వార్టర్స్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు, మరమ్మతులు, ఇతర పనుల వివరాలను ఎస్సై మధుసూదన్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్పీ రంగనాయక్ మాట్లాడుతూ.. ఎస్పీ ఆదేశాలతో ఎస్టేట్ అధికారిగా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించానన్నారు. పోలీస్‌శాఖ ఆస్తుల పరిరక్షణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌తోపాటు క్వార్టర్స్‌ను పరిశీలించి, వాటికి సం బంధించిన నివేదికను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయని, వాటిని తొలిగించడానికి ప్రతిపాదనలు పంపించనునట్లు ఏఆర్ డీఎస్పీ రంగనాయక్ తెలిపారు.

నేడు విగ్రహావిష్కరణ

వెల్దుర్తి, జనవరి 29 : మండలకేంద్రం మాసాయిపేటలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించనున్నట్లు సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఐలమ్మ విగ్రహావిష్కరణకు ప్రజాప్రతినిధులు, నాయకులు రావాలని ఆయన కోరారు.

అన్నిరంగాల్లో రాణించాలి

రామాయంపేట, జనవరి 29 : పద్మశాలీ కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు మద్దెల రమేశ్, యూత్ సంఘ